RNI.No. TELTEL/2010/32434

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 1 | బుధవారం 22 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## మమతకు గుడ్‌బై చెప్పే సమయం

# వచ్చేసింది: అమిత్‌షా





పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేయనుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఉద్వాసన చెప్పే సమయం ఆసన్నమైందని చెప్పారు. కుర్సెయోంగ్‌లో మంగళవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, డార్జిలిం గ్‌లో గూర్ఖా కమ్యూనిటీ చిరకాల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు.'బీజేపీ ప్రభుత్వం అధికారం లో వచ్చిన 6 నెలల్లోనే గూర్ఖాల సమస్యలకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందిస్తాం. గత టీఎంసీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు గూర్ఖాల ఆందోళనలను పట్టించుకో వడంలో విఫలమ య్యాయి' అని అమిత్‌షా అన్నారు.

వార్త 2లో



## ఇరాన్‌తో చర్చలకు రమ్మంటే వస్తా: డొనాల్డ్ ట్రంప్

పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ నాయకత్వంతో నేరుగా సంప్రదింపులు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచనప్రాయంగా పేర్కొన్నారు.'వారు కలవాలనుకుంటే.. మా దగ్గర చాలా మంది సమర్థులైన వ్యక్తులు ఉన్నారు.

వార్త 2లో



## తెలంగాణ ఐఏఎస్‌పై అవినీతి ఆరోపణలు.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

తెలంగాణ ఐఏఎస్ అధికారి రజత్ కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ అధికారిపై వచ్చిన ఫిర్యాదును మూడు నెలల్లోగా తేల్చాలని కేంద్రాన్ని ఆదేశించింది.

2



## కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్లు కూడ బెట్టుకుంది: కడియం

సకల జనుల పోరాటం, ఎందరో ఆత్మబలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం పాలైందని విమర్శిం చారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకుందని ఆరోపించారు.

2



2

## కాళేశ్వరంపై సీబీఐతో విచారణ చేయించు.. బండి సంజయ్‌కు ఎంపీ చామల సవాల్

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కు కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది రాహుకేతు గ్రహమని బండి సంజయ్ అంటు న్నారని.. అసలు బండి సంజయ్ ఏ గ్రహమో చెప్పాలని ఎద్దేవా చేశారు. అసలు నవగ్రహాల్లో ఆయన ఉన్నారా...? అని ప్రశ్నించారు. ఈరోజు హైదరా బాద్ వేదికగా మీడియాతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడా రు. బండి సంజయ్ ప్రెస్‌మీట్లకే పరిమితమయ్యారని విమర్శించారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసు కునే అంశంలో కొంత జాప్యం జరగవచ్చని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలను పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. ఆర్టీసీ ప్రతినిధులంతా ఆ కమిటీకి కార్మికుల సమస్యలు విన్నవిస్తే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తాను అధికారుల దగ్గర చర్చించి సమస్యలు పరిష్కరి స్తామని చెప్పుకొచ్చారు.

2



## ఎమ్మెల్యేల మీద రేవంత్‌కు నమ్మకం లేదు: జీవన్ రెడ్డి

జగిత్యాల:

బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రానికి రేవంత్ రెడ్డి శనిలా మారారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఆయన ఇంకా రెండేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారో లేదో అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో ఏ క్షణమైనా మార్పులు జరగవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా రేవంత్ రెడ్డి బీజేపీతో ములాఖత్ అయ్యారని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఆయనకు నమ్మకం లేదని జీవన్ రెడ్డి విమర్శించారు. సొంత కుంపటి పెట్టుకోవాలనే ఆలోచనలో రేవంత్ ఉన్నారని ఆయన ఆరోపించారు. తన రాజకీయ ప్రయాణంపై స్పందిస్తూ, తన సమర్థత వల్లే తాను అన్ని సార్లు అవకాశాలు పొందానని జీవన్ రెడ్డి అన్నారు. తాను ఎవరినీ తొక్కుకుంటూ రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు.



## కాంగ్రెస్‌కు ప్రజలే బలం.. కార్యకర్తలే ధైర్యం: మంత్రి దామోదర రాజనర్సింహ

2



ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ నేతలకు మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశానికి మంత్రి దామోదర ముఖ్య అతిథిగా హాజరయ్యారు కాంగ్రెస్ కార్యకర్త పదవిని అనుభవించాలని మంత్రి అన్నారు.




2

## కౌంటింగ్ వరకూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవద్దు.. ఈసీ కీలక ఆదేశాలు

కేరళలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది.

## ఢిల్లీ పర్యటనలో రహస్యం ఏమీ లేదు: హరీష్ రావు

హైదరాబాద్:

జగిత్యాలలో మాజీ సిఎం కెసిఆర్ సభ జరిగే సమయానికే సిఎం రేవంత్ రెడ్డి కూడా సభ పెట్టారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. పులిని చూసి నక్క వాలు పెట్టుకున్నట్లు చేశారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ స్థాయి ఏందో..రేవంత్ రెడ్డి స్థాయి ఏందో ప్రజలకు అర్థమైందని తెలియజేశారు. రేవంత్ రెడ్డి మాత్రం కడుపుమంటతో మాట్లాడారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలపై కెసిఆర్ హుందాగా మాట్లాడారని కొనియాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం.. దాన్ని ఆపడం రేవంత్ రెడ్డి తరం కాదని, కాంగ్రెస్ పార్టీ మళ్లీ గెలవదని హరీష్ రావు అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తే.. కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు అయినా దక్కుతాయని, తమ ఢిల్లీ పర్యటనపై రేవంత్ రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని మండిపడ్డారు. తమ ఢిల్లీ పర్యటనలో రహస్యం ఏమీ లేదని, కాళేశ్వరం కేసుకు సంబంధించి న్యాయపరమైన అంశాలపై చర్చించేందుకు ఢిల్లీ వెళ్లామని పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనలో రేవంత్ రెడ్డి ముందు రోజు రాత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారని, ఆ తర్వాత రోజు ఆర్ఎస్ఎస్ కు చెందిన కేంద్ర మంత్రిని కలిశారని అన్నారు. రెండు రైతు భరోసాలు ఎగ్గొట్టారని హరీష్ రావు మండిపడ్డారు.



# ఇరాన్‌తో చర్చలకు రమ్మంటే వస్తా: డొనాల్డ్ ట్రంప్

హైద్రాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ నాయకత్వంతో నేరుగా సంప్రదింపులు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచనప్రాయంగా పేర్కొన్నారు.'వారు కలవాలనుకుంటే.. మా దగ్గర చాలా మంది సమర్థులైన వ్యక్తులు ఉన్నారు. ఒకవేళ వారు నేరుగా నన్నే కలవాలనుకున్నా నాకు అభ్యంతరం లేదు. ఇరాన్ నేతలను కలిసి శాంతి చర్చల గురించి మాట్లాడేందుకు నేను సిద్ధమే' అని ట్రంప్ ప్రకటించారు. నేరుగా కాకపోయినా వర్చువల్‌గా అయినా ట్రంప్ పాల్గొనే అవకాశం ఉన్నట్టు సమాచారం. కాగా, ఇరాన్–అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించే అవకాశం ఉందని అమెరికా మాజీ సీఐఏ చీఫ్ డేవిడ్ హెచ్ పెట్రయాస్ అభిప్రాయపడ్డారు . కాగా, పాకిస్థాన్ వేదికగా అమెరికా–ఇరాన్ మధ్య రెండో దఫా శాంతి చర్చలు జరుగుతాయా, లేదా అనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమపై బెదిరింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో.. వారితో చర్చలకు అంగీకరించే ప్రసక్తే లేదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ అన్నారు. తమ నౌకల రవాణాపై దిగ్బంధనం విధించిన ట్రంప్ ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను దెబ్బ తీశారని అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ ఐఏఎస్‌పై అవినీతి ఆరోపణలు.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ అన్వేషనేత్రం ప్రతినిధి

: తెలంగాణ ఐఏఎస్ అధికారి రజత్ కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ అధికారిపై వచ్చిన ఫిర్యాదును మూడు నెలల్లోగా తేల్చాలని కేంద్రాన్ని ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ల నిధులతో ఐఏఎస్ అధికారి కుమార్తె వివాహం నిర్వహించారని, అది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ కోర్టులో పిటీషన్ దాఖలైంది. ఫైవ్ స్టార్ హోటల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలకు సంబంధించిన ఖర్చులను కాంట్రాక్టర్లే భరించారని పిటీషనర్ ఆరోపించారు. నాలుగేళ్లుగా కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేకపోవడంపై ఢిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ఫిర్యాదుపై తార్కిక ముగింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అధికారం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉం దన్న ఢిల్లీ హైకోర్టు.. ఈ ఫిర్యాదుపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అంశంలో కొంత జాప్యం జరగవచ్చని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలను పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. ఆర్టీసీ ప్రతినిధులంతా ఆ కమిటీకి కార్మికుల సమస్యలు విన్నవిస్తే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తాను అధికారుల దగ్గర చర్చించి సమస్యలు పరిష్కరి స్తామని చెప్పుకొచ్చారు. ఉద్యోగులుగా మీరు.. ప్రభుత్వంగా తాము కలిసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఎలాంటి భేషజాలకు పోకుండా అధికారుల కమిటీకి ఉద్యోగుల సమస్యలు విన్నవించాలని సూచించారు. ఆయా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

### కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు..

మరోవైపు.. టీజీఎస్ ఆర్టీసీకి సంబంధించిన సమస్యలను పరిశీలించడానికి అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీఓఎంఎస్ నంబర్ 66ను విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) ఉద్యోగుల నుంచి, వారి సేవా నిబంధనలు, సంబంధిత విషయాలపై పలు సమస్యలను లేవనెత్తుతూ ప్రభుత్వానికి వినతులు అందుతున్నాయి. ఈ వినతులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు లేవనెత్తిన సమస్యలను పరిశీలించి, తగిన సిఫార్సులను సూచించడానికి ప్రభుత్వం అధికారుల కమిటీని ఏర్పాటు చేసింది.

# కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్లు కూడబెట్టుకుంది: కడియం శ్రీహరి

జనగామ, అన్వేషనేత్రం ప్రతినిధి

సకల జనుల పోరాటం, ఎందరో ఆత్మబలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం పాలైందని విమర్శిం చారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకుందని ఆరోపించారు. ఇప్పుడు వాళ్లే నీతులు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. 'నేను ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు. నిజాయితీగా, నిక్కచ్చిగా ఉన్నాను కాబట్టి రాజకీయాలలో నిలబడగలిగాను' అని ఎమ్మెల్యే



వెల్లడించారు.అవినీతి, అక్రమాలకు దూరంగా ఉన్నానని.. అందుకే 35 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో తప్పుడు పనులు చేసి తలవంపులు తీసుకువచ్చిన వారు చాలా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నియోజకవర్గ ప్రజలు గర్వపడే విధంగానే నా పని తీరు ఉంటుంది' అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు.

# మమతకు గుడ్‌బై చెప్పే సమయం వచ్చేసింది: అమిత్‌షా

కుర్సెయోంగ్:అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేయనుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీకి ఉద్వాసన చెప్పే సమయం ఆసన్నమైందని చెప్పారు. కుర్సెయోంగ్‌లో మంగళ ˇవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, డార్జిలిం గ్‌లో గూర్ఖా కమ్యూనిటీ చిరకాల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు.'బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 6 నెలల్లోనే గూర్ఖాల సమస్యలకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందిస్తాం. గత టీఎంసీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు గూర్ఖాల ఆందోళనలను పట్టించుకోవడంలో విఫలమయ్యాయి' అని అమిత్‌షా అన్నారు. గూర్ఖాల చరిత్రను అణిచివేసేందుకు మమతా దీదీ ప్రయత్నించారని, గూర్ఖాలకు జరుగుతున్న అన్యాయాలకు ముగింపు పలికే సమయం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, టీఎంసీ మన కొండప్రాంతాలను రక్తంతో పెయింట్ వేశారని, గూర్ఖాలకు జరిగిన అన్యాయాలకు నరేంద్ర మోదీ నాయకత్వంలో తెరపడుతుందని చెప్పారు.'గూర్ఖా సోదరులపై వందలాది తప్పుడు కేసులు పెట్టారు. వాటన్నింటినీ జూలై 31వ తేదీలోగా ఉపసంహరిస్తాం. గూర్ఖా ఉద్యమాన్ని వాళ్లు అణిచివేశారు. మేము ఆ కేసులన్నీ ఉపసంహరిస్తాం. ఇక నిరసనలకు తావులేని విధంగా సమస్యలను పరిష్కరిస్తాం' అని అమిత్‌షా భరోసా ఇచ్చారు.



### జైళ్లకు పంపిస్తాం..

సందేశ్‌ఖాలీ వంటి ఘటనలను అమిత్‌షా ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మహిళలపై నేరాలు పెరిగాయని, బీజేపీ అధికారంలోకి రాగానే ఆ నేరాలకు బాధ్యులైన వారందిరినీ జైళ్లకు పంపిస్తామని అమిత్‌షా చెప్పారు. కుర్సెయోంగ్, కుల్తి, సల్బోని, ఛాందిపూరూర్ తదితర కీలక ప్రాంతాల్లో అమిత్‌షా మంగళవారంనాడు సుడిగాలి ప్రచారం సాగించారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా జరుగనుండగా, మే4న ఫలితాలు వెలువడతాయి.

# కాళేశ్వరంపై సీబీఐతో విచారణ చేయించు.. బండి సంజయ్‌కు ఎంపీ చామల సవాల్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కు కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది రాహుకేతు గ్రహమని బండి సంజయ్ అంటున్నారని.. అసలు బండి సంజయ్ ఏ గ్రహమో చెప్పాలని ఎద్దేవా చేశారు. అసలు నవగ్రహాల్లో ఆయన ఉన్నారా...? అని ప్రశ్నించారు. ఈరోజు (మంగళవారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. బండి సంజయ్ ప్రెస్‌మీట్లకే పరిమితమయ్యారని విమర్శించారు. తెలంగాణలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఆయనకు ఏమైనా ఉందా...? అని నిలదీశారు. మెట్రో ఫేజ్ 2, ట్రిపుల్ ఆర్, మూసీ ప్రక్షాళన విషయంలో బండి సంజయ్ వైఖరి ఏంటి..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. భువనగిరి లోక్‌సభ పరిధిలో కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చే సభను కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి ఏర్పాటు చేయాలని.. ఈ సభ కోసం పార్టీలకు అతీతంగా ప్రజలను తీసుకువచ్చే బాధ్యత తమదని చెప్పుకొచ్చారు.

### కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు చేయట్లేదు..

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశిస్తే 24 గంటల్లో చర్యలు చేపడతామని కిషన్ రెడ్డి అన్నారని.. మరి ఇప్పుడేమి చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. 2025 ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఇస్తే ఇప్పటి వరకు విచారణ ఎందుకు చేయట్లేదని నిలదీశారు. అనవసరమైన అంశాల్లో కేంద్ర జేబు సంస్థలు సీబీఐ, ఈడీ, ఐటీని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బండి సంజయ్ శాఖ పరిధిలోనే సీబీఐ ఉంది కదా...? అని ప్రస్తావించారు. బండి సంజయ్ ఏ గ్రహమో చెప్పిన తర్వాత.. తెలంగాణకు ఏం చేశారో సమాధానం చెప్పాలని సవాల్ చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం కుప్పకూలిందని అన్నారు. కాళేశ్వరంలో బీఆర్ఎస్ లక్ష కోట్లు దోచుకుందని ఆరోపించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంగా మారిందని చెప్పిన మోదీ అండ్ కో ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో బండి సంజయ్ ఎంపీగా, కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌కి కాళేశ్వరం ఏటీఎంగా మారడానికి అక్కడ ఏముందో బండి సంజయ్ చెప్పాలని ప్రశ్నించారు.

### జీవన్ రెడ్డిని పీసీసీ ప్రెసిడెంట్ చేయాలని అనుకున్నాం..

జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లి ఆలోచన లేని పని చేశారని.. కేసీఆర్ ఆయనకు ఆ పార్టీ జనరల్ సెక్రటరీ పదవి ఇచ్చారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లో జీవన్ రెడ్డిని పీసీసీ ప్రెసిడెంట్‌గా చేయాలని అనుకున్నామని తెలిపారు. నిన్నటితో జీవన్ రెడ్డి ఎపిసోడ్ అయిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్‌లో అలిగినట్లు బీఆర్ఎస్‌లో ఆయన అలిగితే ఎవరు పట్టించుకోరని సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్‌లో అలిగితే టీపీసీసీ ప్రెసిడెంట్, ఏఐసీసీ సెక్రటరీలు జగిత్యాల దాకా వచ్చి ఆయనతో మాట్లాడారని ప్రస్తావించారు. జనరల్ సెక్రటరీ పదవికి కాంగ్రెస్‌లో ఎలాంటి ప్రాముఖ్యం ఉంటుందో జీవన్ రెడ్డికి తెలుసునని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య పీసీసీ ప్రెసిడెంట్‌గా చేసి బీఆర్ఎస్‌లో చేరితే ఇప్పుడు పరిస్థితి ఏంటి...? అని ప్రశ్నించారు. పొన్నాలకు పట్టిన గతే.. రేపు జీవన్ రెడ్డికి పడుతుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సెటైర్లు గుప్పించారు.

# కాంగ్రెస్‌కు ప్రజలే బలం.. కార్యకర్తలే ధైర్యం: మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి, అన్వేషనేత్రం ప్రతినిధి

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ నేతలకు మంత్రి దామోదర రాజనర్సింహ(ఞఎశీఞతీఞ ఞయిఞఞతీఞంఱఎష్ఞ) పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశానికి మంత్రి దామోదర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాయకుల్లో వర్గపోరు ఉంటే పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పదవిని అనుభవించాలని మంత్రి అన్నారు.వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన ఉన్నా లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బలమని.. కార్యకర్తలే ధైర్యం, స్థైర్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో సిద్ధాంతాలు, విశ్వాసం తక్కువని... అవకాశవాదం ఎక్కువన్నారు. ఎప్పుడూ శత్రువుని తక్కువ అంచనా వేయకూడదని సూచించారు. 70 వేల ఉద్యోగాలను ప్రభుత్వం ఇప్పటికే భర్తీ చేసిందని వెల్లడించారు. ఆరోగ్య శాఖలో ఇంకో 3 నెలల్లో మొత్తం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం పథకం దేశంలో ఎక్కడా లేదని దామోదర రాజనర్సింహ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో సింగూరు ప్రాజెక్ట్‌ను టూరిజం స్పాట్‌గా మారుస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

# కౌంటింగ్ వరకూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవద్దు.. ఈసీ కీలక ఆదేశాలు

తిరువనంతపురం: అన్వేషనేత్రం ప్రతినిధి

కేరళలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓట్ల లెక్కింపు ముందువరకూ ఎట్టి పరిస్థితుల్లోనూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవరాదని ఆదేశాలిచ్చింది.కోజికోడ్‌లోని పెరంబ్ర నియోజకవర్గంలో ఈవీఎంలు ఉంచిన స్ట్రాంగ్‌రూమ్‌ను తెరిచారని, పాలక్కాడ్‌లోని నెన్మర నియోజకవర్గంలో మరో స్ట్రాంగ్ రూమ్‌ను తెరిచేందుకు ప్రయత్నించారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో కేరళ చీఫ్ ఎలక్టోరల్ అధికారి రతన్ యు కేల్కర్ తాజా ఆదేశాలు జారీ చేశారు. స్ట్రాంగ్‌రూమ్‌లు కానీ, సీల్‌వేయని రూములు కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సమగ్రత, పారదర్శకత, భద్రతను పరిరక్షించేందుకు అధికారులంతా ఈ సూచనలను పాటించాలని కోరారు.కాగా, ఏ ఒక్క స్ట్రాంగ్ రూమ్‌ను తెరవలేదని కోజికోట్ జిల్లా యంత్రాంగం వివరణ ఇచ్చింది. పోలింగ్ రికార్డుల వెరిఫై, అప్‌డేట్ కోసం సీల్ చేయని మెటీరియల్ రూమ్‌ను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో తెరిచినట్టు జిల్లా ఎన్నికల అధికారిగా కూడా ఉన్న కలెక్టర్ స్నేహిల్ కుమార్ సింగ్ తెలిపారు. బిల్డింగ్ మొదటి అంతస్తులోని సీల్ వేసిన గదిలో ఈవీఎంలు, వీవీపాట్‌లు ఉన్నాయని, కేంద్ర పరిశీలకులు, అభ్యర్థుల ఏజెంట్ల పర్యవేక్షణలో ఉన్న ఈ సీల్డ్ గదిని ఎవరూ తెరవలేదని చెప్పారు. 140 నియోజకవర్గాలున్న కేరళ అసెంబ్లీకి పోలింగ్ ఏప్రిల్ 9న జరిగింది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

# కెసిఆర్ హయాంలోనే సివిల్ సప్లయ్ లో అక్రమాలు: ఎంపి అర్వింద్

హైదరాబాద్:

భూముల ధరలు దేశవ్యాప్తంగా పెరిగాయని బిజెపి ఎంపి అర్వింద్ తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ చెప్పినవన్నీ కేంద్రం నిధులతో చేసినవేనని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 72 ఏళ్ల వయసులోనూ కెసిఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడారని, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు, భారీగా బకాయిలు పెట్టి పోయారని విమర్శించారు. కెసిఆర్ హయాంలోనే సివిల్ సప్లయ్ లో అక్రమాలు ప్రారంభమయ్యాయని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆనాటి నుంచి కెసిఆర్ కోవర్టు అని అర్వింద్ తెలియజేశారు. కేంద్రం తెచ్చిన బిల్లులో కరెంట్ మీటర్ అనేది లేనేలేదని, రైతుల వద్ద కరెంట్ బిల్లు వసూలు చేయాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదని అన్నారు. ఆదివాసీలకు పోడుభూములకు పట్టాలు ఇస్తానని కెసిఆర్ హామీ ఇచ్చారని, ఆదిలాబాద్ లో పోడుభూముల పట్టాలు అడిగిన మహిళలపై దౌర్జన్యాలు చేయించారని మండిపడ్డారు. తెలంగాణలో రైతులను ఆదుకోలేదు కానీ, పంజాబ్ కు వెళ్లి చెక్కులు ఇచ్చి వచ్చారని ఎంపి అర్వింద్ ధ్వజమెత్తారు.

# 2028 ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు బుద్ధి చెబుతారు: అడ్లూరి

హైదరాబాద్:

బిఆర్ఎస్ పాలనలో రైతుబంధు డబ్బుల కోసం బిఆర్ఎస్ ను కుదువపట్టారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. రెండున్నరేళ్లలోపే రాష్ట్రం ఆగమైందనడం విడ్డూరం అని అన్నారు. మాజీ సిఎం వ్యాఖ్యలను అడ్లూరి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వడ్డీలు కట్టలేక ఉద్యోగులకు జీతం ఇవ్వలేని స్థితికి తెచ్చారని విమర్శించారు. గత పదేళ్లలో ప్రతిపక్ష నేతలు కనీసం మాట్లాడలేని పరిస్థితులు ఉండేవని తెలియజేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్ని పదవులు అనుభవించి ఇప్పుడు విమర్శిచడం సరికాదని అన్నారు. పార్టీ వీడవద్దని కాంగ్రెస్ నేతలు జీవన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశామని, వారం రోజుల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు



ప్రారంభిస్తామని అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై కేంద్రమంత్రులను సిఎం కలిసినా స్పందన లేదని, వడ్ల కొనుగోళ్లు, యూరియా విషయంలో ఇబ్బందులు లేవు అని అన్నారు. 2028 ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు బుద్ధి చెబుతారని, జగిత్యాలలో సభ ఉన్నా మాజీ మంత్రి హరీష్ రావు ఢిల్లీ వెళ్లడం వెనుక ఆంతర్యమేంటి? అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి చూపిస్తామని అడ్లూరి లక్ష్మణ్ సవాల్ విసిరారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ పని ఐపోయింది.



ఏడాదికి ఒక్కసారి బయటకు వచ్చే ప్రతిపక్ష నేతకు ప్రజలపై, ప్రజాస్వామ్యం పై ఎంత గౌరవం ఉందో అర్థం అవుతుంది.వచ్చే సారి ఈ ప్రతిపక్ష హోదా కూడా బీఆర్ఎస్ కు దక్కదు.గత పదేళ్లలో చేసిన తప్పులకు కల్వకుంట్ల కుటుంబం కటకల్లోకి వెళ్ళక తప్పదు.బీఆర్ఎస్ లో బావా, బామ్మర్దుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది.హరీష్ రావు బీఆర్ఎస్ లో ఉంటారనే నమ్మకం లేదు.జీవన్ రెడ్డిని లీడర్ ను చేసిందే కాంగ్రెస్ పార్టీ.పార్టీలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి 14 సార్లు బీ ఫామ్ ఇచ్చింది.ఇవాళ బీఆర్ఎస్ కూడా ఆయనకు గుర్తింపు ఇవ్వడానికి కారణం, కాంగ్రెస్ ఆయనను పెద్ద లీడర్ గా చూసి నందుకే..గతంలో కాంగ్రెస్ లో మంచి హోదాలో ఉన్న, పొన్నాల లక్ష్మయ్య, బీఆర్ఎస్ లో చేరడంతో ఇవాళ ఆయన పరిస్థితి ఎలా ఉందో, అందరికీ తెలుసు.రేపు జీవన్ రెడ్డి పరిస్థితి కూడా అంతే అవుతుంది ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాము, మిగిలిన ఒకటి రెండు హామీలను కూడా పూర్తి చేసి, మరోసారి ప్రజల మద్దతు పొందుతాము.మీ

సిలివేరు అనిల్ యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు



ఈరోజు ఇటీవల మహబూబాద్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన బొమ్మన బోయిన వెంకన్న గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు ఈ కార్యక్రమంలో నాయకులు జక్క మహబూబ్ రెడ్డి గారు, 16 వ వార్డ్ కౌన్సిలర్ బద్రు నాయక్ గారు,పంజా కల్పన గారు, మంగళ పెల్లి సోమయ్య గారు, రాఘవులు గారు మరియు వేర్పుల వెంకన్న గారు తదితరులు శాలువాతో సత్కరించడం జరిగింది.







మహిళా బిల్లు ముసుగు తొడిగిన దొంగ డి లిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ ఈ రోజు గాంధీ భవన్ లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమాశీలో భాగంగా ప్రోగ్రాంలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీంభరత్ పాల్గొన్నారు మహిళా బిల్లు ముసుగు లో బీసీ, బహుజనుల తో పాటు దక్షిణ భారత ప్రజల ను దోచుకోడానికి బీజేపీ తెచ్చిన కుట్రపూరిత బిల్లు వెనక ఉన్న మోసాన్ని దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు గుర్తించాలి అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని కార్యాలయానికి బిల్లు లో ఉన్న కుట్ర ను వ్యతిరేకిస్తూ భారీ ఎత్తున తెలంగాణ నుంచి పోస్ట్ కార్డ్ లను పంపే ఉద్యమానికి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారి పిలుపు మేరకు వారు నాయకత్వం లో కార్యక్రమాన్ని గాంధీ భవన్ వేదిక గా నిర్వహించడం జరిగిందని శ్రీజ్యోతి భీమ్ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు తాను కృతజ్ఞతలు తెలిపారు.



నల్గొండ జిల్లా

నల్గొండ ఆర్ అండ్ బి శాఖ మాత్యుల క్యాంప్ కార్యాలయం ఇందిరా భవన్ లో జిల్లా కలెక్టర్ ,అధికారులతో రబీ ధాన్యం సేకరణ పై సమీక్షిస్తున్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పెంచాలని ఆదేశించిన మంత్రి.అన్ని కేంద్రాలకు అవసరమైనన్ని లారీలు పెంచాలని ఆదేశం.రాత్రి ,పగలు లైట్లు ఏర్పాటు చేసి ధాన్యం కొని మిల్లుల కు పంపండి.ధాన్యం ఎక్కువగా వచ్చే గ్రామాలను విశ్లేషించండి.అక్కడికి ఎక్కువ లారీలు పంపండి. రోడ్లపై ధాన్యం పోయకుండా అవసరమైతే పాఠశాలలు,ఫంక్షన్ హాల్స్ వద్ద కేంద్రం పెట్టండి.రైతులు ,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తాగు నీరు,నీడ ఖచ్చితంగా ఉండాలి. నల్గొండ నియోజక వర్గంలో 2 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం

# మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు సమగ్ర ప్రణాళిక




డ్యాం సేఫ్టీ అధికారులతో చర్చించి కీలక నిర్ణయాలు
గత లోపాలను సరిదిద్దుతూ పనుల పునరుద్ధరణ
ప్రాజెక్టును త్వరగా వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యం
నాణ్యత, భద్రతపై ఎలాంటి రాజీ లేదు




చరిత్ర కేవలం రాజకీయ నాయకులను మాత్రమే గుర్తుంచుకోవచ్చు, కానీ దేశ భవిష్యత్తును క్షేత్రస్థాయిలో నిర్మించేది మాత్రం పౌర సేవకులే.వ్యవస్థలోని లోపాలను సరిదిద్దుతూ, సామాన్యుడి ఆశలకు రూపమిస్తున్న ప్రతి అధికారిక జాతీయ పౌరసేవల దినోత్సవ శుభాకాంక్షలు...

నేనావత్ దేవరన్ నాయక్
లికాంగ్రెస్ పార్టీ యువ నాయకులు

# కొర్రతండాలో పోషణ పక్షం కార్యక్రమం.

**పాల్గొన్న సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్**

**ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయలక్ష్మి.**



నేడు దేవరకొండ మండలం మైనంపల్లి కొర్రతండా లో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు ఈసమావేశానికి ముఖ్యతిథిలుగా స్థానిక సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ గారు.సూపర్ వైజర్ విజయలక్ష్మి గారు హాజరై బాలింతలు. గర్భిణీ మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు. మరియు ఆహారం గురించి వివరించారు. అదేవిధంగా బాల్యవివాహాలను అరికట్టెల చూడాలని కోరారు. మిషన్ వాత్సల్య కింద తల్లి తండ్రులు లేనివారిని గుర్తించి వారిని ఈ పథకంలో చేర్పిస్తే నెలకు 4000 వేళా రూపాయలు ఇస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీపీయూ సభ్యులు జెల్లా అంజలి.వార్డు సభ్యులు కొర్ర సునీత బద్దు. కొర్ర లక్ష్మీ ప్రశాంత్. కొర్ర కిషన్ నాయక్.అంగన్వాడీ టీచర్లు బుజ్జి. కమలమ్మ. లచ్చి. ఆశ కార్యకర్త ధనమ్మ. తదితరులు పాల్గొన్నారు








RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అనర్థదాయకం!

సామాన్యులకు ఎంతోకొంత ఊరటగానున్న ఆరోగ్యశ్రీ పథక సేవలను, రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం అనర్థదాయకం. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకాలను కలిపి హైబ్రిడ్ మోడ్‌లో యూనివర్సల్ హెల్త్ పాలసీని రూపొందించాలని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో అది జనాన్ని వైద్య ఆరోగ్య సేవలకు దూరం చేయడమే అవుతుంది. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న కుటుంబాలకు బీమా కంపెనీ ద్వారా కుటుంబానికి ఏడాదికి రూ.2.5 లక్షల వరకు, ఆపైన ఖర్చయితే ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు కవరేజ్ ఉంటుందన్నది ప్రచారానికి బాగానేవుంటుంది. దారిద్ర్య రేఖకు ఎగువున ఉన్న కుటుంబాలకు ఏడాదికి రూ.2 నుంచి 5లక్షల వరకు బీమా కవరేజ్‌ను అందిస్తామనీ ఇదంతా కలిపి యూనివర్సల్ హెల్త్ కవరేజి అని సర్కారు నమ్మబలుకుతోంది. రాష్ట్ర




విభజన అనంతరం 2015-16ల్లో ఎపిఎల్ కుటుంబాలకూ హెల్త్ కవరేజి అని ప్రచారం చేసి ప్రీమియంలు కట్టించుకున్నారేకానీ ప్రజలకు లబ్ధి చేకూరిన దాఖలాల్లేవు. తాజా పథకం ద్వారా 3257 రకాల వైద్య సేవలు అందజేస్తారని, ప్రతి రోగికి ఒక క్యూఆర్ కోడ్ ఇచ్చి అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్న అమాత్యుల మాట నీటిమీద రాతగానే మిగిలిపోవచ్చు. రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించగా తొలి దశలో ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందుల కళాశాలలో అమలు చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వైద్య కళాశాలలు నైపుణ్యానికి, నాణ్యతకు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తాయి. ప్రైవేటు యాజమాన్యాలు మెరిట్ పక్కనబెట్టి సంపన్నులకే సీట్లు ఇస్తాయి కనుక పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్యవిద్యకు దూరం అవుతారు. వ్యాపార దక్పథం ముందుకు వచ్చి పేదలకు వైద్యం అందుబాటులో లేకుండా పోతుంది. వైద్య ఆరోగ్య రంగం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండడం సరైనదని అనేక దేశాల్లో నిరూపితమైంది. యుకె, నెదర్‌ల్యాండ్స్ ఇంకొన్ని స్కాండినేవియన్ దేశాల్లో ఆదర్శవంతమైన ఆరోగ్య వ్యవస్థ నడుస్తోంది.

ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే! ప్రభుత్వ వైద్యం బలపడి ఉచితంగా అందిస్తేనే అది సాధ్యమవుతుంది. ప్రైవేట్ ఇన్సూరెన్సు కంపెనీలు వ్యాపారం చేస్తాయే కానీ సేవ చేయవు. అనర్థదాయకమైన ఈ నిర్ణయాలను ఉపసంహరించుకొని ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ఆరోగ్య సేవలను కొనసాగించాలి. సెల్ఫ్‌ఫైనాన్స్ పేరుతో మెడికల్ కాలేజీల్లో ఉన్న రిజర్వేషన్ సీట్లలో సగం సీట్లను లక్షలకు అమ్ముకునే జిఓ 107, 108ని రద్దు చేయాలి. ఇదిలావుండగా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో రాజ్యాంగాన్ని, సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉల్లంఘించి ప్రైవేటు పంప్డ్ స్టోరేజి హైడ్రో ప్రాజెక్టుకు అనుమతులిచ్చిన ప్రభుత్వం గురువారంనాటి క్యాబినెట్ సమావేశంలో వాటి సామర్థ్యం పెంచడం, నీటి కేటాయింపులను కూడా చేయడం దారుణం. జలవనరుల శాఖ మార్గదర్శకాలు, లభ్యతకు అనుగుణంగా కేటాయింపులకు ఆమోదం తెలిపామని చెబుతున్నా ఆచరణలో నదుల్లోని నీటిని విద్యుత్ ప్రాజెక్టులే పొందుతాయి కనుక దిగువనున్న ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. కడప జిల్లా కొండాపురం మండలంలో చింత గ్రీన్ ఎనర్జీ కొప్పోలు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు ఏకంగా గండికోట రిజర్వాయర్‌ను లోయర్ రిజర్వాయర్‌గా ఉపయోగించడానికి ఆమోదం తెలపడం ప్రమాదకరం. గత వైసిపి ప్రభుత్వ పెద్దలు లంచాలు బొక్కి ఒప్పందాలు చేశారని అమెరికాలో కేసులు వచ్చిన సెకి చేసిన సత్యసాయి జిల్లా ముత్తుకుంట గ్రామంలో రూ.800 కోట్ల ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపడం ద్వారా ఇప్పుడు కూడా గత పాలకుల విధానాలే కొనసాగుతున్నాయని చెప్పడమే అవుతుంది. సామాన్యులకు అందే వైద్య ఆరోగ్య సేవలను వారికి దూరం చేసి అదాని అంబానీ వంటి కార్పొరేట్లకు కాసులు కురిపించే విధానాలను ప్రభుత్వం విడనాడాలి. అటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. లేకపోతే రాష్ట్ర ప్రజలకు హాని జరగడమేగాక ప్రభుత్వానికి కూడా రాజకీయంగా చేటు కలగవచ్చు

# ఎగుమతిదారులకు ప్రోత్సాహకాలు..!

## యుఎస్ టారిఫ్‌ల వేళ కేంద్రం కసరత్తు

**న్యూఢిల్లీ :**

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది. ట్రంప్ టారిఫ్‌లతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళనలు నెలకొన్న విషయం తెలిసిందే.



ఈ నేపథ్యంలోనే భారత ఎగుమతిదారులకు మద్దతునిచ్చేలా ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టనుందని రిపోర్టులు వస్తోన్నాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తోందనే అక్కసుతో భారత్‌పై ట్రంప్ 50 శాతం టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఈ అధిక టారిఫ్‌ల వల్ల వస్త్రాలు, జౌళి ఉత్పత్తులు, ఆభరణాలు, రత్నాలు, వ్యవసాయ, మత్స్య సంబంధిత ఉత్పత్తుల ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోన్న నేపథ్యంలో కేంద్రం ప్రోత్సాహక చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా చిన్న ఎగుమతిదారులు ఎదు ర్కొంటున్న ద్రవ్య పరిమితులను పరిష్కరించాలని కేంద్రం యోచన. అదే విధంగా కంపెనీలపై నిర్వహణ భారం తగ్గించేలా చర్యలు తీసుకోవడంతో పాటుగా ఎగుమతులకు సంబంధించిన రంగాల్లో ఉద్యోగ భద్రతను కల్పించడం, ఎగుమతుల కోసం కొత్త మార్కెట్లను అన్వేషణకు మద్దతునిచ్చేలా కేంద్రం ప్రణాళికలు రూపొందిస్తోందని సమాచారం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటా దాదాపు 20 శాతంగా ఉంది.

## ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు

2.15 శాతం వాటా విక్రయం

బెంగళూరు : ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హోల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యూలేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జిఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

# కంపెనీలు జిఎస్‌టి ఫలాలను బదిలీ చేయాలి

## ప్రతీ రూపాయి వినియోగదారుడికి చేరాలి

## వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్

**న్యూఢిల్లీ :**

జిఎస్‌టి కౌన్సిల్ తగ్గించిన పన్ను రేట్లను కంపెనీలు వినియోగదారులకు బదిలీ చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ఆదా అయిన ప్రతీ రూపాయిని వినియోగదారులకు అందించాలన్నారు. అదే విధంగా దేశీయ ఉత్పత్తులకు ఎక్కువ ప్రచారం కల్పించాలని సూచించారు. భారతీయుల కష్టార్జితంతో ఇక్కడి భూమిలో పండిన ఉత్పత్తులకు మద్దతును అందించాలన్నారు. స్వదేశీ ఉత్పత్తులు దేశంలోని ప్రతీ మూలకు చేరినప్పుడు అవి ఆర్థిక విలువతో పాటు దేశ స్వావలంబనను సూచిస్తాయన్నారు. జిఎస్‌టి శ్లాబులను 5, 18 శ్లాబులకు పరిమితం చేస్తూ బుధవారం జిఎస్‌టి కౌన్సిల్ తీర్మాణం చేసిన విషయం తెలిసిందే. కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి పియూష్ గోయల్ తగ్గిన రేట్లను వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీలకు, విక్రేతలకు సూచించారు.

## రుణాల విస్తరణకు డిమాండ్ : ఎస్‌బిఐ ఛైర్మన్

జిఎస్‌టి కౌన్సిల్ పన్ను రేట్లను 5 శాతం, 12 శాతానికి పరిమితం చేయడం పరోక్ష పన్ను సంస్కరణల్లో ఒక మైలురాయి అని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి అన్నారు. గతంలో 12 శాతం, 18 శాతం పన్ను విధించబడిన గృహోపకరణాలు ఇప్పుడు 5 శాతంలోకి వచ్చాయన్నారు. ఇది తక్కువ ఆదాయం కలిగిన వారికి ఉపశమనం అందిస్తుందన్నారు.. ఎక్కువ వినియోగ శక్తితో, డిమాండ్, రుణ విస్తరణ పెరిగి ఆర్థిక వృద్ధికి దోహదం చేయనుందని సిఎస్ శెట్టి అన్నారు. బీమా రంగం తక్కువ ప్రీమియంతో మెరుగైన రక్షణ కవరేజీ సహా బీమా వినిమయం విస్తరణకు దోహదం చేయనుందన్నారు. రాబోయే త్రైమాసికాల్లో జిడిపి వృద్ధికి సానుకూల ప్రభావం చూపుతుందన్నారు.

## నిర్మాణ వ్యయం తగ్గనుంది : అన్‌రాక్

కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిలో మార్పులు చేస్తూ తీసుకున్న నిర్ణయం ద్వారా రియల్ ఎస్టేట్‌కు ఊతం లభించనుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. నిర్మాణ రంగంలోని పలు వస్తువుల ధరలకు సంబంధించిన శ్లాబులను మార్చడం ద్వారా ముడి సరుకుల వ్యయం తగ్గనుందని ఆన్‌రాక్ గ్రూప్ ఛైర్మన్ అనుజ్ పూరి పేర్కొన్నారు. సిమెంట్‌పై పన్నులు తగ్గడం ద్వారా నిర్మాణ వ్యయం 3-5 శాతం వరకు తగ్గనుందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభావం చూపని జిఎస్‌టి శ్లాబుల తగ్గింపు

**ముంబయి :**

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) శ్లాబుల తగ్గింపు మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపలేకపోతోంది. ఆర్థిక వ్యవస్థలో ఉన్న బలహీనతలు, అమెరికా టారిఫ్‌ల భయాలు ఇప్పటికీ ఇన్వెస్టర్లను వెంటాడుతున్నాయి. జిఎస్‌టి శ్లాబులను 5, 12 శాతాలకు తగ్గించడం ద్వారా మార్కెట్లు పరుగులు పెడతాయని ప్రభుత్వ వర్గాలు ఊహించినప్పటికీ.. ఆచరణలో భిన్నంగా ట్రేడింగ్ అవుతోన్నాయి. గురువారం, శుక్రవారం సెషన్‌లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ రోజు రోజుకు పడిపోతూ చరిత్రలోనే ఎప్పుడూ లేని కనిష్ట స్థాయి 88.27కు దిగజారింది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడంతో వారాంతం సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు మిశ్రమంగా నమోదయ్యాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 7.25 శాతం తగ్గి 80,710.76 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 7 పాయింట్లు పెరిగి 24,641 వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం సెషన్‌లోనూ సెన్సెక్స్ 150 పాయింట్ల ర్యాలీతో సరిపెట్టుకుంది. వారాంతం సెషన్‌లో బిఎస్‌ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండిస్ట్రీస్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉండగా.. ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ షేర్లు అధికంగా నష్టపోయాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 0.20 శాతం, స్మాల్ క్యాప్ 0.19 శాతం చొప్పున పెరిగాయి. ఆటో రంగం 1.125 శాతం, లోహ రంగం 0.68 శాతం, మీడియా 0.59 శాతం చొప్పున పెరగ్గా.. ఐటి రంగం ఏకంగా 1.44 శాతం నష్టపోయింది. ఇదే బాటలో ఎఫ్‌ఎంసిజి 1.42 శాతం, రియాల్టీ 1.16 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.



# మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు సమగ్ర ప్రణాళిక




డ్యాం సేఫ్టీ అధికారులతో చర్చించి కీలక నిర్ణయాలు
గత లోపాలను సరిదిద్దుతూ పనుల పునరుద్ధరణ
ప్రాజెక్టును త్వరగా వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యం
నాణ్యత, భద్రతపై ఎలాంటి రాజీ లేదు

# టివిజెఏ పనితీరు అభినందనీయం

## -మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

అన్వేషనేత్రం ప్రతినిధి

వీడియో జర్నలిస్టుల సంక్షేమం కోసం, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెండు రోజుల క్రితం జరిగిన టివిజెఏ కార్యవర్గ ఎన్నికల్లో





గెలుపొందిన ఆఫీస్ బేరర్లకు శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా గెలుపు పత్రాలను మంగళవారం నాడు బషీర్ బాగ్ లోని దేశోద్ధారక భవన్ లో అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఆయా న్యూస్ ఛానెల్స్ లో పనిచేస్తున్న వందలాది వీడియో జర్నలిస్టులను ఏకం చేసి, అసోసియేషన్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. వీడియో జర్నలిస్టుల సంక్షేమం కోసం తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. మీడియా రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగునంగా, వీడియో జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు వృత్తి గౌరవాన్ని పెంపొందించడానికి మీడియా అకాడమీ చర్యలు చేపడుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ, 740మంది సభ్యులతో కొనసాగుతున్న వీడియో జర్నలిస్టుల అసోసియేషన్ తమ సంఘానికి అనుబంధంగా పనిచేయడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఇంతమంది వీడియో జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ అసోసియేషన్, దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆయా కమిటీల్లో వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ కు ప్రాతినిధ్యం దక్కేలా తాము కృషి చేస్తున్నట్లు విరాహత్ అలీ స్పష్టం చేసారు. అలాగే ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరీ కోసం టీయుడబ్ల్యూజే కృషి చేస్తుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్న్ అధికారి మోహన్ రాజ్ పిల్లయ్, తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి, టివిజెఏ తాజా మాజీ అధ్యక్షుడు,



హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు వనం నాగరాజు, అసోసియేషన్ నూతన అధ్యక్షుడు హరీష్ నందూరి, ఉపాధ్యక్షుడు పి. ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.సన్నీ, సహాయ కార్యదర్శి వి.జనార్దన్ రెడ్డి, కోశాధికారి ఆర్. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి,టీయుడబ్ల్యూజే అధ్యక్షులు విరాహత్ అలీలు సత్కరించారు.







ఈరోజు మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రాంరెడ్డి నగర్ లో బస్తి బాటలో కార్యక్రమం విద్యుత్ అధికారులు పర్యటించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యుడు చేవెళ్ల బాలయ్య బాబు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు కాలనీలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని త్రి ఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలని చేవెళ్ల బాలయ్య బాబు కోరారు ఈ కార్యక్రమంలో ఏఈ లావణ్య గారు లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గారు మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

# వడ్డెరుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అండ







అన్వేషనేత్రం ప్రతినిధి


నల్లగొండలోని ఎమ్మెన్నార్ గార్డెన్స్‌లో జరిగిన అఖిలభారత



వడ్డెర సంక్షేమ సంఘం సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు.. చిన్న చిన్న కాంట్రాక్టు పనులు చేస్తూ, నిరంతరం శ్రమించి జీవనోపాధి పొందుతున్న వడ్డెరుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డెరులకు రావాల్సిన పెండింగ్ బిల్లులన్నింటినీ విడుదల చేశామని చెప్పారు.వచ్చే నెలలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పోస్టుల్లో వడ్డెరులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వడ్డెరులకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా నా దృష్టి కి తీసుకొని వస్తే నేను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తానని అన్నారు.అదేవిధంగా, నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న వడ్డెరుల సంక్షేమ సంఘ భవనాన్ని పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నల్లగొండ కార్పొరేషన్ చైర్మన్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్ నాగరత్నంరాజు అనేకమంది కార్పొరేటర్లు వడ్డెర సంఘము నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వడ్డెర సంఘము మహిళా మణులు అనేకమందిప్రజలు పాల్గొన్నారు











మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు సమగ్ర ప్రణాళిక
డ్యాం సేఫ్టీ అధికారులతో చర్చించి కీలక నిర్ణయాలు
గత లోపాలను సరిదిద్దుతూ పనుల పునరుద్ధరణ
ప్రాజెక్టును త్వరగా వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యం
నాణ్యత, భద్రతపై ఎలాంటి రాజీ లేదు
శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు
ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు.




కాళేశ్వరం పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం
ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తాం
ఎన్డీఎస్ఏ సూచనల మేరకు మరమ్మతులు చేస్తాం
ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రాజెక్టును మళ్లీ వినియోగంలోకి తీసుకొస్తాం..
అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ చేపడతాం
మేడిగడ్డ వద్ద మీడియా సమావేశంలో
ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు

# ఉత్తమాటలే తప్ప విషయం లేదు

అన్వేషనేత్రం ప్రతినిధి

హైదరాబాద్ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం బీఆర్ఎస్ జగిత్యాల సభ పై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:–

నిన్న జగిత్యాల సభలో కే. చంద్రశేఖర్ రావు గారి ప్రసంగంలో ఉత్తమాటలే తప్ప విషయం లేదని, సబ్జెక్ట్ అంతకన్నా లేదని అన్నారు. కేసీఆర్ తనకు తాను ఏదో ఆపాదించుకుంటున్నారని, కానీ మా ముఖ్యమంత్రి గారికి అయన మీద ఎలాంటి ఉద్దేశం లేదని అన్నారు. అయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతిపక్ష నాయకునిగా చాలా కాలం కొనసాగాలని మా ముఖ్య మంత్రి గారు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ కవి అలిశెట్టి ప్రభాకర్ దొరల గడీలను బద్దలు కొట్టాలని కూడా కవిత్వం రాసారని . ఆయన చరిత్రే దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర అని, మీరు అయన పేరు తీసుకోవడంతో ఆయన ఆత్మ ఎక్కడున్నా గోషిస్తుందని పేర్కొన్నారు.బిఆర్ ఎస్ పార్టీ నుండి అనేక మందిని అవమానించి బయటకు పంపిన చరిత్ర మీదని విమర్శించారు. ముఖ్యంగా ఈటెల రాజేందర్ గారు, విజయశాంతి గారు,




నాగం జనార్ధన్ రెడ్డి గారు, నాయిని నర్సింహారెడ్డి గారి వంటి నాయకులను గౌరవించకపోగా తీవ్రంగా అవమానించి బయటకు పంపిన చరిత్ర మీదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని బీఆర్ఎస్ పాలనలో తగిన విధంగా గౌరవించలేని దౌర్భాగ్య పాలన మీది అని, మాజీ మంత్రి టి. రాజయ్యను మంత్రి పదవి నుంచి అవమానకరంగా తొలగించిన నీచ సంస్కృతి నీది అని విమర్శించారు. మీ ప్రభుత్వ హయాంలో గొర్రెల స్కాం, చేప. పిల్లల స్కాం, లిక్కర్ స్కాం, దళిత బంధు వంటి పథకాల్లో అవినీతి జరిగింది. అందుకే మిముల్ని ప్రజలు పక్కన పెట్టారు,కేసీఆర్ ప్రభుత్వం అంటేనే స్కీమ్‌లు, స్కాంలు లాగా తయారు చేశారు.. మా ప్రభుత్వం ద్వారా పేదలకు అండగా నిలబడి....ఉచిత బస్సు ప్రయాణం కల్పించినం , ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం , 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం , సన్నబియ్యం వంటి ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. సకల జనుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది తప్ప ఒక్కరి వల్ల కాదని మాజీ ముఖ్యమంత్రిని విమర్శించారు గత ఎన్నికల నుండి వరుస ఓటముల ఎదుర్కొన్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీపై ప్రజల విశ్వాసం తగ్గిందని అన్నారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, జూబ్లీహిల్స్, కంటోన్మెంట్, పార్లమెంట్ ఎన్నికల్లో వరుస ఓటమి పాలయ్యారు ఇంకా ఏ మొఖం పెట్టుకొని జనంలోకి వస్తున్నారని అన్నారు..!! మూసీ నది ప్రక్షాళన ద్వారా నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సాగు నీరు,తాగునీరు అందించేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుంటే దానిపై అనవసర విమర్శలు చేస్తున్నారని అన్నారు.మీ పరిపాలనలో దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి హామీలు అమలు కాలేదని అవి ఉత్త హామీలుగా మిగిలి పోయాయి అని విమర్శించారు..

ఈరోజు 20 డివిజన్లోని చెరువు సుందరీ కరణ.కొరకు .2. మంజూరు చేసిన.కేంద్ర మంత్రి.బండి సంజయ్ గారికి స్వాగతం పలుకుతూ సన్మానం చేయడం జరిగింది గౌరవనీయులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు మరియు గౌరవనీయులు మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు డిప్యూటీ మేయర్ సునీల్ రావు గారు 20 డివిజన్ కార్పొరేటర్ పర్వతం మల్లేశం గారు మరియు 19వ డివిజన్ సుధ గోని మాధవి కృష్ణ గౌడ్ గారు 21వ డివిజన్ వరాల నరసింహ అన్నగారు ఆయా డివిజనల్ లో కార్పొరేటర్స్ కార్యకర్తలు పార్టీ అభిమానులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు 20 డివిజన్ ఇంచార్జ్ ఆస్తాపురం తిరుమల సిటీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు



# 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 151 మంది విద్యార్థులు, 2450000 పారితోషకం

అన్వేషనేత్రం ప్రతినిధి

పేద విద్యార్థుల చదువుకు చేయూత నిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తున్న రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు ప్రతి విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సహాయం చేసే విధంగా తయారవ్వాలి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎల్ల కాలం ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటుంది ప్రజల కు తెలిపారు కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి కె ఎస్ ఎఫ్ చైర్పర్సన్ మానవసేవే మాధవసేవ, నేను బడిని గుడితో సమానంగా చూస్తా ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించాల్సిందే వాళ్ల తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందే పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి






ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వము విద్యా వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుంది విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి, డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్స్ కు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి మనకోసం మనం బ్రతకడంలో గొప్పేమీ లేదు మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్నవారి కోసం బ్రతకడమే గొప్పతనం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు పేద విద్యార్థులు చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం(2025–2026) లో ప్రథమ స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 25000, 15000, 10000 నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందజేశారు గౌరవ మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి దంపతులు..ఈ కార్యక్రమాన్ని మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి గారు.. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన 151 మంది విద్యార్థిని విద్యార్థులను సన్మానించి 24,50000 రూపాయల చెక్కులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. పేదింటి విద్యార్థులకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత ఏడాది జులై 6న, 2024–2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా 15000, 10000, 7500 రూపాయల నగదు బహుమతిని 62 ప్రభుత్వ పాఠశాలలోని 189 విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు... అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరో అడుగు ముందుకేసి ఇంటర్లో ఉత్తీర్ణత సాధించిన వాళ్లకు నగదు బహుమతిని అందించారు.. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు చేస్తున్న ఈ సహాయానికి పేద తల్లిదండ్రుల్లో తమ పిల్లల్ని బాగా చదివించాలని ధైర్యం పెరిగింది... ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి దంపతులు చేస్తున్న ఈ సహాయానికి విద్యార్థిని విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొంది భవిష్యత్తులో తాము కూడా ఎదిగి పదిమందికి సహాయం చేసే విధంగా తయారవుతామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారికి హామీ ఇచ్చారు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ లక్ష్మీ గారు మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు చెప్పిన మాటలకు మేము కూడా స్ఫూర్తి పొందుతున్నామని,




ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థిని విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సాయం చేసే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు..2018 లో గడపగడప తిరిగి ఎంతో మంది సమస్యలు తెలుసుకున్నామని పది సంవత్సరాలుగా రాజగోపాల్ రెడ్డి గారు ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, మునుగోడు నియోజకవర్గం నాయకులందరూ మీ ప్రాంతంలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకురావాలని కోరారు... మా ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తుందని భగవంతుడు ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఇస్తుంటాడు తమకున్న దాంట్లో తోచినంత ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు...

నాకంటే ఎక్కువ సమాజం కోసం పరితపిస్తుంది నా శ్రీమతి లక్ష్మి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమల మార్పులు తీసుకొస్తుంది నాకంటే ఎక్కువగా సమాజం కోసం నా శ్రీమతి లక్ష్మీ పరితపిస్తుందని కరోనా కాలంలో ఐదు కోట్ల రూపాయల విలువచేసే నిత్యవసర సరుకుల పంపిణీలో ఆమె కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు.. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను మనం ప్రోత్సహించాల్సిందేనని వాళ్ళ తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందేనని పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందేనని తీర్చి చెప్పారు. నేను బడిని గుడితో సమానంగా చూసే




వ్యక్తిని అని మానవసేవే మాధవ సేవకు భావించి సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు.. మునుగోడులో పదిమంది లక్షలు పదిమంది రాజగోపాల్ రెడ్డి గారు తయారవ్వాలని రాజగోపాల్ రెడ్డి ఒక్కడే అనుకుంటే కాదని ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో మీకు చేతనేంత సహాయం చేయాలని కోరారు.. విద్యా వైద్యం సమాజంలో రెండు కండ్ల లాంటివి అని ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతగా ఆ విషయాల కోసం సహాయం చేయాలన్నారు... పేద తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ అవసరమైతే బంగారం అమ్మి కూడా చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. విద్యార్థిని విద్యార్థులను సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని, డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్స్ కు ఆకర్షితులు కాకుండా అనునిత్యం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ చెడు మార్గం వైపు వెళ్లకుండా కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని అన్నారు... మనకోసం మనం బ్రతకడంలో గొప్పేం లేదని మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్న వారి కోసం బ్రతకడమే గొప్పతనం అని ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న వారి కోసం ఎంతో కొంత సహాయపడాలని కోరారు..












# షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ









అన్వేషనేత్రం ప్రతినిధి

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి మరియు కొడకండ్ల మండలాలకు చెందిన లబ్ధిదారులు, స్థానిక నాయకులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 24,02,784/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే గారు అందజేశారు. అలాగే కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు రూ. 26,03,016/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ రెండు మండలాలను కలిపి మొత్తం 50 మంది లబ్ధిదారులకు రూ. 50,05,800/- మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఆర్థిక భారం తగ్గించేందుకు కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువుకు భరోసా..ప్రభుత్వ విద్యకు ప్రోత్సాహకం..విద్యార్థి తల్లిదండ్రులకు రాజన్న నింపిన గుండె ధైర్యం..

విద్యార్థుల ప్రతిభకు రాజన్న ప్రోత్సాహకం ప్రథమ స్థానం విద్యార్థులకు 25,000 రూ" ద్వితీయ స్థానం విద్యార్థులకు 15,000 రూ" తృతీయ స్థానం విద్యార్థులకు 10,000 రూ" నగదు ప్రోత్సాహకం..మునుగోడు నియోజకవర్గం మొత్తం 18 కళాశాలలు 151 మంది విద్యార్థులు మొత్తం పారితోషికం 24,50000 రూపాయలు..హ్యాట్సాప్ టు రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే సార్




# ముఖ్యమైన అడుగు ముందుకు





అన్వేషనేత్రం ప్రతినిధి

పాలకుర్తి నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మరో ముఖ్యమైన అడుగు ముందుకు వేశారు. తన సొంత నిధులతో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి యువతలో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానికులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమం భాగంగా తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, శిక్షణ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత, విద్యార్థిని విద్యార్థులు హాజరై ఆసక్తి చూపడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో, యువతకు కంప్యూటర్ జ్ఞానం అత్యవసరమైందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత కూడా నగరాల యువతతో సమానంగా అవకాశాలు



పొందాలంటే డిజిటల్ నైపుణ్యాలు తప్పనిసరి అని వారు అన్నారు. అందుకే ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం, మీా ాటటఅషెవ, ఇంటర్నెట్ వినియోగం, డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ అప్లికేషన్లు, ఈ-గవర్నెన్స్ సేవలు వంటి అంశాలలో ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నారు. అనుభవజ్ఞులైన ఇన్‌స్ట్రక్టర్లు విద్యార్థులకు పాఠాలు బోధించనుండగా, శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేయబడతాయని, ఈ సర్టిఫికెట్లు ఉద్యోగ అవకాశాల సాధనలో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే గారు తెలిపారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గారి ఈ నిర్ణయం యువతకు ఎంతో ఉపయోగకరమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం యువతకు కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు













హైదరాబాద్ :-

మేడిపల్లి ప్రాంతంలో పి. భవ్యతేజ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన యాదాద్రి హాస్పిటల్ ను ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ప్రారంభించి, హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి ఆధునిక సదుపాయాలతో కూడిన హాస్పిటల్స్ ఎంతో అవసరమని అన్నారు. యాదాద్రి హాస్పిటల్ ద్వారా మేడిపల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత శ్రీ ఏపూరి సోమన్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు హాస్పిటల్ యాజమాన్యబంధువులు శ్రేయోభిలాషులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట

# రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జోరుకి బ్రేక్..

## చరిత్ర సృష్టించిన టిమ్ డేవిడ్..

ఢిల్లీ క్యాపిటల్స్‌తో సొంత వేదిక బెంగళూరులో జరుగుతున్న ఐపీఎల్ లీగ్ మ్యాచులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్లు రాణించారు. కఠినమైన పిచ్ కండీషన్‌లో ఆర్సీబీ బ్యాటర్లు 180 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టుకు మోస్తరు టార్గెట్ ఇచ్చారు. చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు జట్టు గత 6 మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఓడలేదు. తాజా మ్యాచులో బెంగళూరు ఆటగాళ్ళు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కోలేకపోయారు. స్టార్ బ్యాటర్ టిమ్ డేవిడ్ కేవలం 26 పరుగులు చేశాడు. అయితే ఒక చారిత్రాత్మక రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు, ఫిల్ సాల్ట్ ఒక బలమైన అర్ధ సెంచరీ సాధించాడు, కానీ రన్ మేషిన్ విరాట్ కోహ్లీ ఫ్లాప్ అయ్యాడు.టిమ్ డేవిడ్ ఈ మ్యాచ్‌లో 17 బంతులు ఆడి 26 పరుగులు మాత్రమే చేశాడు. తన ఖ్రూా కెరీర్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. బంతుల పరంగా టిమ్ డేవిడ్ ఐపీఎల్ లో అత్యంత వేగంగా వెయ్యి పరుగులు చేసిన 2వ బ్యాటర్‌గా నిలిచాడు. డేవిడ్ 560 బంతుల్లో 1000 పరుగులు పూర్తి చేశాడు. ఆర్సీబీ బ్యాటర్ కంటే ముందు 545 బంతుల్లో వెయ్యి పరుగులు ఆండ్రీ రస్సెల్ ఉన్నాడు. ట్రావిస్ హెడ్ 575 బంతుల్లోనే వెయ్యి పరుగులు చేయగా.. ఫిల్ సాల్ట్ సైతం 575 బంతుల్లో, హెన్రిచ్ క్లాసెన్ 594 బంతుల్లో 1000 రన్స్ సాధించి టాప్ 5 లో నిలిచారు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ విధ్వంసం సృష్టించాడు. 38 బంతుల్లో 63 పరుగులతో అర్ధ సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్ కేవలం 19 పరుగులు, 18 పరుగులు చేసి అవుట్ అయ్యారు. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా త్వరగా ఔటయ్యాడు. కెప్టెన్ పాటిదార్ కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఒకానొక స్టేజీలో బెంగళూరు 13 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 132 పరుగులతో ఉంది. భారీ స్కోరు ఖాయమని భావిస్తున్న సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు విజృంభించారు. ఢిల్లీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చివరి 7 ఓవర్లలో బెంగళూరు జట్టు కేవలం 45 పరుగులు మాత్రమే చేయగలిగింది. అదే సమయంలో 4 వికెట్లు కూడా కోల్పోవడంతో బెంగళూరు జట్టు 200 పరుగులు మార్క్ దాటలేకపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు కెప్టెన్ అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, లుంగి ఎంగిడి తలో 2 వికెట్లు తీశారు. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.

## ఉత్కంఠపోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌దే గెలుపు

### చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు

### ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం

ఐపీఎల్ 2026లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఢిల్లీ జట్టు విజయం సాధించింది. కేఎల్ రాహుల్ (57), స్టబ్స్ (60 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు మెరిపించాడు. రెండు సిక్సర్లు కొట్టి ఢిల్లీకి విజయాన్ని అందించాడు. ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం. అటు ఢిల్లీకి మూడో విజయం. వరుసగా రెండు మ్యాచులు నెగ్గిన బెంగళూరు.. మూడో మ్యాచ్‌లో ఓడిపోయింది. బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి ఓపెనర్లు విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ శుభారంభం అందించినప్పటికీ.. ఢిల్లీ బౌలర్లు మధ్య ఓవర్లలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి స్కోర్ వేగాన్ని కట్టడి చేశారు. ఆర్సీబీ ఓపెనర్లు కోహ్లీ (19), సాల్ట్ (63) తొలి ఓవర్ నుంచే ధాటిగా ఆడారు. మొదటి ఓవర్లోనే 13 పరుగులు రాబట్టి ఇన్నింగ్స్ వేగంగా మొదలుపెట్టారు. అయితే లుంగీ ఎంగిడి వేసిన 6వ ఓవర్లో కోహ్లీ భారీ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా ఫిల్ సాల్ట్ నిలకడగా ఆడుతూ 38 బంతుల్లో 63 పరుగులు (4 ఫోర్లు, 3 సిక్సర్లు) చేశాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో సాల్ట్ ఔట్ కావడంతో ఆర్సీబీ ఇన్నింగ్స్ స్లో అయ్యింది. ఇక మధ్య ఓవర్లలో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ బెంగళూరు బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. రజత్ పాటిదార్ (8), దేవదత్ పడిక్కల్ (18) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. అక్షర్ పటేల్ కీలకమైన సమయంలో టిమ్ డేవిడ్ (26) వికెట్ తీసి ఆర్సీబీని దెబ్బతీశాడు. చివరి 5 ఓవర్లలో ఆర్సీబీ బ్యాటర్లు భారీ స్కోరు సాధిస్తారని అనుకున్నా.. టీ నటరాజన్, లుంగీ ఎంగిడి అద్భుతమైన యార్కర్లతో ఆర్సీబీ బ్యాటర్లను కట్టడి చేశారు. 19వ ఓవర్లో కేవలం 2 పరుగులు మాత్రమే ఇచ్చి ఢిల్లీ పైచేయి సాధించింది. చివరి ఓవర్లో భువనేశ్వర్ కుమార్ క్రీజులోకి వచ్చి ఒకట్రెండు పరుగులు తీయడంతో బెంగళూరు స్కోరు 175కి చేరింది. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీయగా, ఎంగిడి, ముఖేష్ కుమార్ చెరో వికెట్ పడగొట్టారు. ఇక 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్.. వరుస విజయాలతో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జైత్రయాత్రకి బ్రేక్ వేసింది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో.. చివరికి ఢిల్లీనే విజయం వరించింది. 176 రన్స్ టార్గెట్‌ను ఢిల్లీ జట్టు 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేజ్ చేసింది. మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) చరిత్ర సృష్టించింది.



ఐపీఎల్ చరిత్రలోనే ఒకే వేదికగా 100 మ్యాచ్‌లు ఆడిన తొలి జట్టుగా నిలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌తో ఈ ఫీట్ సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీకి ఇది 100వ మ్యాచ్. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే జట్టు కూడా ఈ ఫీట్ సాధించలేదు. కోల్‌కతానైట్‌రైడర్స్, ముంబై ఇండియన్స్ తమ హోమ్ గ్రౌండ్స్ 90 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడి తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఐపీఎల్ 2008లో ఇదే రోజు(ఏప్రిల్ 18న) చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్‌సీబీ తొలి మ్యాచ్ ఆడింది. సరిగ్గా 18 ఏళ్ల తర్వాత ఇదే రోజు చిన్నస్వామి స్టేడియం వేదికగా 100వ మ్యాచ్‌ను పూర్తి చేసుకుంది. ఈ 100 మ్యాచ్‌ల్లో ఆర్‌సీబీ 49 గెలిచి 46 మ్యాచ్‌ల్లో ఓడింది. 4 మ్యాచ్‌ల్లో ఫలితాలు తేలలేదు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ 98 మ్యాచ్‌లు ఆడి 54 గెలిచింది. 42 మ్యాచ్‌ల్లో ఓడిన కేకేఆర్.. రెండింటిలో ఫలితాలు తేలలేదు. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై 95 మ్యాచ్‌లు ఆడి 58 గెలిచింది. మరో 37 మ్యాచ్‌ల్లో ఓడింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా 89 మ్యాచ్‌లు ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ 39 గెలిచి 49 మ్యాచ్‌ల్లో ఓడింది. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ 80 మ్యాచ్‌లు ఆడి 53 గెలిచింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 175 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్(38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించగా.. టీమ్ డేవిడ్(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26) పర్వాలేదనిపించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.ఈ టోర్నీలో ఆర్‌సీబీ ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడి 4 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై శుభారంభం చేసిన ఆర్‌సీబీ సీఎస్‌కే, లక్నో సూపర్ జెయింట్స్‌లను ఓడించింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో మాత్రం ఓటమిపాలైంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక


సినిమా
CINEMA

# వచ్చేయేడు స్టార్ హీరోల సందడి

## భారీ బడ్జెట్‌తో వస్తున్న ప్రముఖ హీరోల మూవీస్

తెలుగు చలనచిత్ర పరిశ్రమకే కాదు.. ఇండియన్ సినిమా హిస్టరీలో 2027 సంవత్సరం ఒక మైలురాయిగా నిలవబోతోంది. స్టార్ హీరోలందరూ గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని భారీ బడ్జెట్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇండియన్ సినిమా స్థాయిని పెంచేలా, మునుపెన్నడూ లేని విధంగా ఈ క్రేజీ ప్రాజెక్టులు విడుదల కానున్నాయి. ప్రభాస్, మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ భారీ సినిమాలు బ్యాక్ టు బ్యాక్ విడుదల కాబోతున్నాయి. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగ కలయికలో రాబోతున్న 'స్పిరిట్' మూవీ 2027 మార్చి 5న విడుదల కానుండగా.. ఈ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ విధ్వంసం సృష్టిస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.





ఇందులో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి' ఏప్రిల్ 7న రిలీజ్ కానుండగా, భారతీయ సినిమాకు హాలీవుడ్ స్థాయిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందనే అంచనాలున్నాయి. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న డ్రాగన్ కూడా వచ్చే ఏడాదిలోనే రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. 2027 ద్వితీయార్థంలో ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదల కానుందని తెలుస్తోంది. ఇక పుష్ప తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాస్ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'రాకా' కూడా నెక్స్ట్ ఇయర్ ఎండింగ్‌లో రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాలో బన్నీ సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా.. బాక్సాఫీస్ షేక్ అవడం గ్యారెంటీ అనే హైప్ ఉంది. మొత్తంగా.. వచ్చే ఏడాదిలో ఈ నలుగురు హీరోలు వెయ్యి కోట్ల సినిమాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఖచ్చితంగా ఈ సినిమాలతో తెలుగు సినిమా స్థాయి మరింత పెరగడం ఖాయం.

## పెద్దిలో స్పెషల్ సాంగ్ కోసం సంయుక్త మీనన్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుండి దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. తాజాగా ఈ సినిమా గురించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఒక ప్రత్యేక గీతం కోసం 'గోల్డెన్ లెగ్' సంయుక్త మీనన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ సినిమాల్లో పాటలు, ముఖ్యంగా మాస్ సాంగ్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'పెద్ది' కోసం ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అదిరిపోయే ట్యూన్ సిద్ధం చేశారని సమాచారం. ఈ మాస్ నంబర్‌లో రామ్ చరణ్ సరసన సంయుక్త మీనన్ ఆడిపాడనుందనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యింది. సంయుక్త తొలిసారిగా అఖండ 2 లో బాలయ్య సరసన జాజికాయ అనే స్పెషల్ సాంగ్ లో నటించి మెప్పించింది. ఇప్పుడు మరోసారి స్పెషల్ సాంగ్‌లో మెగా హీరోతో స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. అయితే ఈ స్పెషల్ సాంగ్ లో చరణ్ సరసన మానస వారణాసి, మృణాల్ ఠాకూర్, పూజాహెగ్డే వంటి భామల పేర్లు వినిపించాయి కానీ చివరికి సంయుక్తకు డైరెక్టర్ బుచ్చిబాబు గ్రీన్ సిగ్నల్ ఇసినట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది.



## పెద్ద మనసు చాటుకున్న చిరంజీవి

ప్రముఖ నటుడు చిరంజీవి మరోసారి పెద్ద మనసు చాటుకున్నారు. ఆపదలో ఉన్న తన సిబ్బందిని ఆర్థిక సాయంతో ఆదుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. మేకప్ ఆర్టిస్ట్ శివనాథ్ హార్ట్ సర్జరీ కోసం రూ.10.5 లక్షలు, మాజీ మేనేజర్ నరసయ్య సతీమణి బైపాస్ సర్జరీకి రూ.9.5 లక్షలు అందజేశారు. సాయం చేయడమే కాదు శస్త్ర చికిత్సల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి, ఆ కుటుంబాలకు అండగా నిలిచారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434